# Inauguration of APSCHE-British Council Communication Skills Programme

10.11.2017

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి – బ్రిటీష్ కౌన్సిల్ సహకారంతో ఆంగ్ల భాష ప్రత్యక్ష బోధనపై అవగాహన సదస్సును ద్రావిడ విశ్వవిద్యాలయంలో భాషాభవనంలో వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... ఆంగ్ల భాషలో సమాచార నైపుణ్యాలను సాధించడం కోసం ప్రతి రోజూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడుతున్నది మరియు వారికి ఏ విధంగా ఉద్యోగ అవకాశాలు కలుగుతున్నది వివరించారు. ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో ఇంకా విస్తరించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్‌కు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఆచార్య సి.హెచ్.రాజేంద్రప్రసాద్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.అచ్యుటర్ బాబు, ఆంగ్ల శాఖ విభాగాధిపతి డా.ఆర్.దైవదత్తం, డా.దిలీప్, డా. కేశవమూర్తి, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




